తెలంగాణ ప్రాణధార.. జీవధార..
కాళేశ్వరం

కాళేశ్వరం అంటే..

- 3 బ్యారేజీలు
- 15 రిజర్వాయర్లు
- 19 సబ్ స్టేషన్లు
- 21 పంప్ హౌజులు
- 203 కిలోమీటర్ల సొరంగాలు
- 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్
- 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్
- 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ
- 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్
- 240 టిఎంసీల నీటి వినియోగం...

ఇదీ.. కాళేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపం

Kaleshwaram Project Line Diagram



రిజర్వాయర్/బ్యారేజీ సామర్థ్యం

	రిజర్వాయర్/బ్యారేజీ	సామర్థ్యం (TMC)
	మేడిగడ్డ బ్యారేజీ	16.17
	అన్నారం బ్యారేజీ	10.87
	సుందిళ్ల బ్యారేజీ	8.83
	మేడారం రిజర్వాయర్	0.78
	మల్కపేట రిజర్వాయర్	3
	అనంతగిరి రిజర్వాయర్	3.5
	రంగనాయక సాగర్ రిజర్వాయర్	3
	మల్లన్న సాగర్ రిజర్వాయర్	50
	కొండపోచమ్మ సాగర్	15

	రిజర్వాయర్/బ్యారేజీ	సామర్థ్యం (TMC)
	బస్వాపూర్ రిజర్వాయర్	11.39
	గంధమల్ల రిజర్వాయర్	9.87
	కొండం చెరువు	3.5
	భూంపల్లి	0.09
	మోతె రిజర్వాయర్	2
	ధర్మారావ్ పేట్	0.5
	కాటేవాడి	0.5
	ముద్దోజివాడి	0.5
	తిమ్మక్కపల్లి	1.5

మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 141 TMC

ఇప్పటి వరకు కాళేశ్వరం నీళ్ళతో జరిగిన సాగు - వివరాలు

కొత్త ఆయకట్టు	ఆయకట్టు స్థిరీకరణ
• కాళేశ్వరం ద్వారా నేరుగా 98,570 ఎకరాలు. • కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల ద్వారా నింపిన 456 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా 39,146 ఎకరాలు కొత్త ఆయకట్టు. • కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో SRSP -1, SRSP స్టేజ్-II మరియు నిజాంసాగర్ నీటితో నింపిన 2,143 MI ట్యాంకుల ద్వారా 1,67,050 ఎకరాలు కొత్త ఆయకట్టు. • మొత్తం 3,04,766 ఎకరాలు కొత్త ఆయకట్టుకి నీళ్ళు.	• SRSP స్టేజ్-1 (LMD), SRSP స్టేజ్-II మరియు నిజాంసాగర్ ప్రాజెక్ట్‌లకి కాళేశ్వరం నీళ్ళు అందించి 17,08,230 ఎకరాల స్థిరీకరణ. • కాళేశ్వరం నీళ్ళు కూడెల్లి వాగు, హల్దీ వాగుల ద్వారా 66 చెక్‌డ్యామ్‌లతో మరో 20,576 ఎకరాలకు సాగునీరు. Source: Submission of Irrigation Engineers Report to the Newly Formed Congress Government

మొత్తం 20,33,572 ఎకరాలకు కాళేశ్వరం నీళ్ళు

తెలంగాణకు గోదావరి జలాలే ఎందుకు కావాలి?

తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి జరిగిన కృషి ఏమైనా ఉందా?

- 1465 కిలోమీటర్ల గోదావరి ప్రయాణంలో, 750 కి.మీ తెలంగాణలో ప్రవాహం.
- ఉమ్మడి ఏపీకి 1480 టీఎంసీల కేటాయింపులు ఉండగా అందులో తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ వాస్తవ వినియోగం ఏనాడూ 400 టీఎంసీలు మించలేదు.
- 2014 వరకు తెలంగాణ ప్రాంతంలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే.
- తెలంగాణ ఉద్యమానికి తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్లకు రూపకల్పన చేసింది.

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం

- 2007 నుండి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుండి ఏ అనుమతి సాధించలేదు.

- ప్రాజెక్టులో ముంపుకు గురయ్యే 85 శాతం భూమి మహారాష్ట్ర లో ఉన్నప్పటికీ అక్కడి ప్రభుత్వంతో అంతరాష్ట్ర ఒప్పందం చేసుకోలేదు. ఒక్క గుంట భూమిని కూడా సేకరించలేదు.

- తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ. 1052.59 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ (CAG)తన నివేదికలో వెల్లడించింది.

> - Substantial funds given as mobilization advances were blocked with the contractors, as recovery thereof could not be affected due to poor progress of works. This was especially so in respect of Pranahita Chevella and Dummugudem Nagarjunasagar Tail Pond projects.
>
> *(Paragraph 4.6)*

> As per the DPR of Pranahita Chevella, a total extent of 6140 acres will be submerged due to this project, out of which, 5247 acres (85.45 *per cent*) falls within Maharashtra. However, the GoAP went ahead with awarding works (May 2008 – May 2009) without sorting out the inter-state issues and entering into any formal agreement with GoM in this regard.

> The other test checked projects where premature payments were made to contractors were Galeru Nagari (**₹94.35 crore**), Nettempadu (**₹1.45 crore**), Dummugudem NS Tail pond (**₹346.78 crore**), Pranahita-Chevella (**₹1052.59 crore**), Telugu Ganga (**₹4.45 crore**) and Gandikota-CBR lift scheme. The total amount of such premature payments was **₹1499.62 crore**. In fact, in Galeru Nagari (package 48), due to increase

Source: 2012 CAG Report on Jalayagnam

ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణంలో కాంగ్రెస్ నిర్లక్ష్యం

- 2007లో రూ. 17,875 కోట్లకు జీవో ఇచ్చి, 19 నెలల్లో ఏ పని చేయకుండానే ప్రాజెక్ట్ కాస్ట్ రూ.38,500 కోట్లకు పెంపు.

- ఆ తర్వాత కేంద్రానికి ప్రతిపాదనలు పంపినప్పుడు రూ. 40,300 కోట్లకు పెంపు. ఏ పని చేయకుండానే అంచనాలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే..

- ప్రాణహిత - చేవెళ్ళ ప్రాజెక్టు కోసం ఏడేండ్లలో రూ. 10వేల కోట్లు ఖర్చు చేసినం అని కాంగ్రెస్ చెప్పడం శుద్ధ అబద్ధం. భూసేకరణ, ఇతర అన్ని పనులకు 7 ఏండ్లలో చేసిన ఖర్చు కేవలం రూ. 3,780 కోట్లు.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Pranahitha – Chevella lift irrigation scheme for diversion of 160 TMC of water from Pranahitha River to Sripada Sagar Project Reservoir for creating Addl.Ayacut 12.00 lakh Acres in Adilabad, Karimnagar, Medak, Nalgonda, Nizamabad and Rangareddy Districts including drinking water and industrial requirements in Telangana region and also to Hyderabad– Administrative Sanction for Rs.17,875 crores - Orders – Issued.

IRRIGATION & CAD (P.W.MAJOR.IRR.VIII (1)) DEPARTMENT

G.O.Ms.No.124, Date:16.05.2007

Read the following:-

3. In the circumstances reported by the Chief Engineer FFC (SRSP) & SSP in the reference 2nd read above, Government hereby accord administrative approval for Rs.17,875 crores (Rupees seventeen thousand eight hundred and seventy five crores only) to take up the works of Pranahitha – Chevalla Lift Irrigation Scheme for diversion of 160 TMC water from Pranahitha River to Sripada Sagar Project.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Major Irrigation Projects – Dr.B.R.Ambedkar Pranahita - Chevella Sujala Sravanthi works for diversion of 160 TMC of water from Pranahita River to Sripada Sagar Project Reservoir for creating an Ayacut of 16.40 Lakh acres in Adilabad, Karimnagar, Medak, Nalgonda, Nizamabad, Warangal and Rangareddy Districts including drinking water and industrial requirements in Telengana region and also to Hyderabad - Status of Jalayagnam Programme and sanction of Revised Administrative Sanction for Rs.38,500 Crores - Orders – Issued.

IRRIGATION & CAD (PW.MAJ.IRR.VIII (1) DEPARTMENT

G.O.Ms.No.238 Dated.17-12-2008.

Read the following:-

2. In the memo third read above, Government have appointed a six (6) Member Committee consisting of Engineer-in-Chief (Admn.) – Chairman, Chief Engineer, PCLIS – Member & Convener, Chief Engineer (CDO), Advisor (CA), Advisor (TSP) and Advisor (T) as Members to examine the report submitted by M/s WAPCOS in respect of Pranahita - Chevella Lift Irrigation Scheme and also to examine the suggested changes in design, details, components and appropriately incorporate while finalizing the basic parameters for different links and their subcomponent duly keeping in mind the interest of the state, technical feasibility and economic viability. Accordingly, the committee including the Director, A.P. GENCO (Special invitee) held a series of meetings and examined the modalities thoroughly, component wise and furnished the recommendations to the Government for according the Revised Administrative Approval for the revised cost of Rs.38,500 Crores. The recommendations of the Expert Committee was also discussed with WAPCOS and they agreed with the recommendations of the committee.

తుమ్మిడిహట్టి వద్దనే ప్రాజెక్టు నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రయత్నం

- కేసీఆర్ గారి ఆదేశాల మేరకు తెలంగాణ ఏర్పడిన నెల వ్యవధిలోనే 23.07.2014 న సాగునీటి మంత్రి హరీష్ రావు, ఇంజినీర్ల బృందం మహారాష్ట్రకు వెళ్లి కాంగ్రెస్ ఇరిగేషన్ మంత్రి హసన్ ముష్రఫ్ ను కలిసి ప్రాజెక్టు నిర్మాణ ఆవశ్యకతను వివరించింది.

- హసన్ ముష్రఫ్ ఈ సందర్భంగా వారి ముఖ్యమంత్రి పృథ్వీ రాజ్ చౌహాన్.. ఏపీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి రాసిన లేఖను గుర్తు చేస్తూ, FRL 152 మీటర్లకు అనుగుణంగా చేపట్టే ప్రాజెక్టు నిర్మాణ పనులు నిరుపయోగం అవుతాయని, తాము 148 మీటర్ల ఎత్తులో నిర్మిస్తేనే అంగీకరిస్తామని ఆనాడే తేల్చి చెప్పినట్లు తెలిపారు.

- రెండు రాష్ట్రాల అధికారుల మధ్య 16/08/2014, 04/02/2015 న రెండుసార్లు హైదరాబాద్ లో ప్రాజెక్టు నిర్మాణం కోసం చర్చలు జరిగాయి.

- 16/08/2014 న హైదరాబాద్ లో జరిగిన ఇంజనీర్ల సమావేశంలో ఆనాటి తెలంగాణ సాగునీటి సలహాదారు దివంగత ఆర్. విద్యాసాగర్ రావు గారు పాల్గొని 152 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ వద్ద ముంపుకు గురయ్యే భూములకు మహారాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పరిహారాన్ని భూయజమానులకు చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.



मुख्य मंत्री
महाराष्ट्र

Chief Minister
Maharashtra
No:- (MS) 13/213097
15 OCT 2013

Dear Shri Reddy,

The proposal to constitute an Inter State Board for development of Dr. B.R. Ambedkar Pranhita - Chavella Project (PCSS), was signed on May 5, 2012. Subsequent to this, there is a tremendous unrest amongst the farmers from Chandrapur and Gadchiroli areas of Maharashtra, who fear that large track of their land would be submerged.

An Interstate Board is responsible for overseeing overall activities like investigation, survey, preparation of project report and execution of PCSS project. However, it has been brought to my notice that the Government of Andhra Pradesh has undertaken considerable work on the project unilaterally presuming the Full Reservoir Level of the barrage across River Pranhita as R.L. 152.00 m. It is also learned that the Government of Andhra Pradesh has signed various contract agreements on the basis of layout drawings of barrage levels, decided unilaterally.

At this Full Reservoir Level of 152.00 m. about 2099 Ha. of land from 22 villages of District Chandrapur and 8 villages of District Gadchiroli are likely to be submerged and this is a main cause of unrest amongst the farmers from this area.

Some of the concerns of the State of Maharashtra were conveyed by the representatives of the State in the first Co-ordination Committee meeting held on January 21, 2013 at Hyderabad. In the said meeting, these concerns were reciprocated positively by the State of Andhra Pradesh. However, the decisions in the said meeting are required to be implemented in the same spirit.

It is also requested that the Andhra Pradesh Government should not proceed with unilaterally decided layouts and control levels as it may lead to unfruitful expenditure.

I am sure Government of Andhra Pradesh will address the concerns of the State of Maharashtra and proceed with the project with mutual consent, regarding various issues involved in the implementation of the project.

With regards,

Yours sincerely,

(Prithviraj Chavan)

Shri N. Kiran Kumar Reddy,
Chief Minister,
Government of Andhra Pradesh,
Hyderabad.

తుమ్మిడిహట్టి వద్దనే ప్రాజెక్టు నిర్మాణం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రయత్నం

- అన్ని అధికారిక సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ తో బ్యారేజి నిర్మాణానికి చిత్తశుద్ధితో తీవ్రంగా ప్రయత్నించింది. కానీ మహారాష్ట్ర ప్రభుత్వం తన వైఖరిని ఏమాత్రం మార్చుకోలేదు.

- మహారాష్ట్రలో ఎన్నికలు జరిగిన తర్వాత కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభుత్వంలో నాటి సాగునీటి మంత్రి గిరీష్ మహాజన్ గారితో తొలుత హరీష్ రావు 23/12/2014 న ముంబాయిలో సమావేశం అయ్యారు. ఇది తన పరిధిలో పరిష్కారం అయ్యే అంశం కాదని, ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చించి పరిష్కరించుకోవాలని గిరీష్ గారు సూచించారు.

- బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా.. మహారాష్ట్ర కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు 152 మీటర్ల ఎత్తులో బ్యారేజి నిర్మాణానికి ఒప్పుకోలేదు. ముంపుకు గురయ్యే ప్రాంతానికి ఎంత డబ్బు అయినా నష్ట పరిహారంగా చెల్లిస్తామని చెప్పినా ఒప్పుకొనే పరిస్థితి లేదని ఆ రెండు ప్రభుత్వాలు తేల్చి చెప్పాయి.

మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్ తో కేసీఆర్ భేటీ

- ఆనాటి మహారాష్ట్ర గవర్నర్ విద్యాసాగర్ గారి సమక్షంలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గారిని 17.02.2015 నాడు స్వయంగా కేసిఆర్ గారే ముంబాయిలో కలిసి ప్రాజెక్టు ఆవశ్యకత గురించి వివరించారు.

- 152 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ తో తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజి నిర్మాణానికి సహకరించాలని, అందుకు గానూ మహారాష్ట్ర ప్రభుత్వం కోరినంత పరిహారాన్ని ముంపు బాధితులకు చెల్లించేందుకు సిద్ధమని కేసిఆర్ హామీ ఇచ్చారు.

మహారాష్ట్ర సీఎం ఫడ్నవిస్ తో కేసీఆర్ భేటీ

- గత కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముంపు గ్రామాల ప్రజలతో కలిసి తానే స్వయంగా పోరాటం చేశానని, కాబట్టి 152 మీటర్ల వద్ద బ్యారేజి నిర్మాణానికి అంగీకరిస్తే రాజకీయంగా సవాళ్ళు ఎదురవుతాయని, 152 మీటర్ల వద్ద ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఒప్పుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు .

- గత కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా 148 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మించుకుంటే అందుకు పూర్తిగా సహకరిస్తామని ఫడ్నవీస్ గారు స్పష్టం చేశారు.

ప్రాణహిత చేవెళ్ల ఎందుకు రీ-ఇంజినీరింగ్ చేయాల్సి వచ్చింది..

A. అంతర్ రాష్ట్ర సమస్యలు..

- ముంపు తగ్గించేందుకు ఎఫ్ఆర్ఎల్ ను 152 మీటర్ల నుంచి 148 మీటర్లకు తగ్గిస్తేనే ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం తేల్చి చెప్పడం.
- తుమ్మిడిహట్టి వద్ద నిర్మించే బ్యారేజి చాప్రాల్ వైల్డ్ లైఫ్ ప్రాంతంలో ఉండటం, అనుమతులు సాధించడం క్లిష్ట తరం అవుతుంది. కాలయాపన జరుగుతుంది.

ప్రాణహిత చేవెళ్ల ఎందుకు రీ-ఇంజినీరింగ్ చేయాల్సి వచ్చింది..

B. నీటి లభ్యత లేకపోవడం..

- హైడ్రాలజీ విభాగం చెప్పిన లెక్కల ప్రకారం, ప్రతిపాదిత ప్రాజెక్టు అవసరాలకు తగినన్ని నికర జలాలు లేవని, కాబట్టి ప్రాజెక్టు పై పునరాలోచన చేయాలని సెంట్రల్ వాటర్ కమిషన్ (CWC) సూచించడం.



670/S
18-02-2015

No. 6/266/2015-PA(S)/168
केन्द्रीय जल आयोग
Central Water Commission
परियोजना मूल्यांकन (दक्षिण) निदेशालय
Project Appraisal (S) Directorate

टेली/ फैक्स Tele/ Fax: 011-26100735
ई- मेल /E-mail: pasdte-cwc@nic.in

कमरा सं 410(द.)/Room No. 410 (S)
सेवा भवन /Sewa Bhawan
आर.के. पुरम /R.K. Puram
नई दिल्ली/ New Delhi-110066
दिनांक: 18.02.2015

To

Chief Engineer,
Dr. B R Ambedkar P-C Sujala Sravanthi Project,
Jalasoudha Building, Errummazil,Hyderabad,
Andhra Pradesh-500004
(Fax No. 040-23306955)

Sub.: Issues related planning aspects of Dr. B R Ambedkar Pranhita-Chevella Sujala Sravanthi project, regd

2. There is a spillage of water during monsoon period especially during the high water stages. It has been estimated that approximately 70.2 TMC water is spilling corresponding to 75% dependable year based on proposed pumping provision for the submitted proposal. In case there arises a need for release of ecological flows as one of the condition in general being imposed now a days by MoEF wherein 30% monsoon flows, 25% non-monsoon/non-lean season and 20% in lean season corresponding to 75% dependable year is being advocated to be released, under such circumstances the proposed diversion of 160 TMC of water may not be available for utilisations. The strategy to meet out planned utilisations under such circumstances may be clearly brought out.

3. The command area map in a scale of 1:1,00,000 may be submitted showing the proposed command as well as existing command of existing/proposed projects (Major & medium projects) in the command area of this project. In case there is any overlapping of command with any existing/proposed project, this may please removed at this stage itself.

It is requested that above clarifications may please be submitted on priority.

Yours faithfully,

18-02-15
(Pramod Narayan)
Director



O/o. the Chief Engineer
Dr. B.R.A. Pranahita Chevella, SS
INWARD: No: 576
Date: 10/3/15

No. 6/266/2015-PA(S)/163
केन्द्रीय जल आयोग
Central Water Commission
परियोजना मूल्यांकन (दक्षिण) निदेशालय
Project Appraisal (S) Directorate

टेली/ फैक्स/ Tele/ Fax: 011-26100735
ई- मेल /E-mail: pasdte-cwc@nic.in

कमरा सं 410(द.)/Room No. 410 (S)
सेवा भवन /Sewa Bhawan
आर.के. पुरम /R.K. Puram
नई दिल्ली/ New Delhi-110066
दिनांक: 04 .03.2015

To,

The Chief Engineer,
Dr. B.R. Ambedkar Pranahita-Chevella Sujala Sravanthi Project,
Jalasoudha Building,
Errummanzil, Hyderabad,
Andhra Pradesh.
Pin – 500004
Fax No. - 04023306955

Sub: Dr. B.R. Ambedkar Pranahita- Chevella Sujala Sravanthi Project.
Ref: 1. CWC No. 7/AP-87/2008 - Hyd(S)/30 dated : 26.2.2015
2. CWC U.O. No. 1/3/2014-HCD (NW&S)/1259 dated : 27.2.2015

(xii) As evident from detailed water availability studies carried out by project authorities and this office in last few years, the net water availability at the barrage location is about 165 TMC at 75 percent dependability which includes perceived surpluses from the share of u/s states (i.e. assuming the utilization of u/s states limited to 75 percent availability) of 63 TMC. It is seen from the master plans of u/s states that the planned utilization are more than 75 percent availability as indicated below:

As such the availability of surpluses from u/s states as estimated at barrage site may not be reliability available in future. The project are advised to review the quantum of divertible flows from Pranhita barrage site considering the overall availability at the location, requirement of environmental flows, capacity of pumping, storage of barrage, en-route and command area storages etc.

ప్రాణహిత చేవెళ్ల ఎందుకు రీ-ఇంజినీరింగ్ చేయాల్సి వచ్చింది..

भारत सरकार
केन्द्रीय जल आयोग
सिंचाई आयोजन (दक्षिण) निदेशालय

203 (द), सेवा भवन
रामकृष्णपुरम, नई दिल्ली 110066

विषय: Feasibility Report for the Project "Pranahita-Chavella Lift Irrigation Scheme".

संदर्भ: CWC U.O. 6/266/2008-PA(S)/210 and 642 dated 13/02/2008 and 12/7/08

Please refer to your letter No. 6/266/2008-PA(S)/210 and 642 dated 13/02/2008 and 12/7/08 respectively on the above subject. The feasibility report has been examined in details and the observations are given below:

Introduction

The project envisaged diversion of 160 TMC Pranahita water through lift irrigation to serve 4.94 lakh ha net CCA Nalgonda, Rangareddy, Medak, Nizamabad, Karimnagar and Adilabad district including drinking and industrial requirement of Hyderabad and restoring shortage in planned utilisation under SRSP Stage-II, Flood Flow canal Singur project, Medium Irrigation project in Nizamabad and Karimnagar districts besides restoring shortfall in minor irrigation tanks. Diversion capacity of canal 462 cumecs by means of 281.6 Km gravity channel and 208.1 Km tunnel gravity and 8.5 Km pressurized pipe. In all, seven links have been proposed in the project namely

There are 23 major online tanks and 1,096 minor tanks within command and in vicinity. Besides these tanks, there is requirement of artificial reservoir also for the creating within and around the project area either by increasing the capacity of existing reservoir, tanks and/or creating additional new tanks.

Basic Planning

- No command map has been given in the report indicating the details of the area to be stabilized, new command area coming under irrigation and water distribution network. It is suggested that a coloured Index map showing command area of the scheme may be furnished.
- Some of the online reservoirs proposed to be utilized in this project i.e. Sripad Sagar, are still in planning stage only. Project authorities should either integrate their present proposal with the planned project for comprehensive planning or the Pranahita project should be planned only after the approval of the unapproved projects falling online in the proposed system.
- The canals of the some of the existing projects are proposed to be utilized in transfer of the water. The canal capacity provided in existing project may

c. రిజర్వాయర్ల నిల్వ సామర్థ్యం..

22.07.2008 న రాసిన లేఖలో ప్రాణహిత చేవెళ్ళ DPR పై స్పందిస్తూ ప్రాజెక్టులో తగినంత నిల్వ సామర్థ్యం కలిగిన బ్యారేజీలు లేవని పేర్కొంటూ ఈ లోటును పూరించడానికి ప్రాజెక్టులో కృత్రిమ జలాశయాలను నిర్మించాలని లేదా ఆన్ లైన్ జలాశయాల నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవాలని CWC సూచించడం.

ప్రత్యామ్నాయ స్థలం ఎంపిక కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ సర్వే

- తుమ్మిడిహట్టి వద్ద ప్రతిపాదించిన బ్యారేజి నిర్మాణం కోసం ప్రభుత్వ పరంగా, రాజకీయంగా అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ, అవేమి ఫలించక పోవడంతో, ప్రత్యామ్నాయ స్థలం కోసం ఆలోచన చేయడం జరిగింది.
- **కేంద్ర ప్రభుత్వ సంస్థ వాప్కోస్ ఎంపిక చేసిన స్థలమే మేడిగడ్డ.**

GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Irrigation & CAD Department - Dr. BRAPCSS – Preparation of Detailed Project report for construction of Barrage at Medigadda (Kaleshwaram) & Lift Irrigation Scheme, Mahadevpur (M), Karimnagar District to Mid Manair Reservoir – Revised Estimate Submitted for approval – Permission Accorded – Orders issued.

===

IRRIGATION & CAD (Projects-II) DEPARTMENT

G.O.RT.No. 40 **Dated: 18-01-2016**
Read:-

From the Chief Engineer, Dr. B.R. Ambekar Pranahita Chevella Sujala Sravanthi Project, Hyderabad,Lr.No.CE/Dr.B.R.A PCSS/DCE/DEE-3/AEE-9/WAPCOS/2015/918, Dt.15-10-2015.

@@@

ORDER:

In the circumstances reported by the Chief Engineer, Dr. B.R. Ambedkar Pranahita Chevella Sujala Sravanthi, Hyderabad in the reference read above, Government after careful examination of the proposal hereby accord Revised administrative approval for Preparation of DPR for construction of Barrage at Medigadda (Kaleshwaram) & Lift Irrigation scheme, Mahadevpur (M) Karimnagar District Mid Manair Reservoir" with an amount of Rs.677.67 Lakhs.

2. The expenditure shall be debited to the following Head of Account:

4700 – Capital out lay on Major & Medium Irrigation
01 – Major Irrigation (Commercial)
MH – 167 – Pranahita – Chevella LIS
GH – 11 – Normal State Plan
SH – 26 Dam & Other appurtenant works
530/531 – Other Expenditure.

3. This order issues with the concurrence of Finance (WP) Department vide their U.O.No.554/246/WP/A1/2015, Dated:30-11-2015.

4. The Chief Engineer, Dr. B.R. Ambedkar Pranahita Chevella Sujala Sravanthi, Hyderabad shall take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SHAILENDRA KUMAR JOSHI
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

RECOMMENDATIONS OF CABINET SUB-COMMITTEE ON RE-ENGINEERING OF MAJOR IRRIGATION PROJECTS.

The Government vide G.O.Rt.No. 655 GAD (Cabinet) Dept., dated 15.3.2016 have constituted the Cabinet sub-committee with the following Ministers to examine and suggest measures and modalities to the Government for resolving the issues in re-engineering of Major Irrigation projects:-

1	**Sri T Harish Rao** Hon'ble Minister for Irrigation, Marketing & Legislative Affairs	Chairman
2	**Sri Etela Rajender** Hon'ble Minister for Finance & Planning, Small Savings, State Lotteries, Consumer Affairs, Legal Metrology and Civil Supplies	Member
3	**Sri Tummala Nageshwar Rao** Hon'ble Minister for Roads & Buildings, Women & Child Welfare Development	Member

The Cabinet Sub-committee met on 27.3.2016, 5.4.2016 and 9.4.2016.

In order to address the above issues and to make the project functional and to achieve the contemplated benefits by effectively utilizing the Telanagana States's share of Godavari water, the Government has decided to re-engineer the project as follows:

1. Construction of barrage across river Pranahita at Tummidihetti(V) with FRL +148.00m to irrigate 2.00 Lakh acres in Adilabad district (East).
2. Construction of barrage across river Godavari below the confluence of river Pranahita at Medigadda near Kaleshwaram.
3. Construction of two more barrages between Medigadda & Sripada Yellampally Project at Annaram & Sundila to convey the water from Medigadda to SYP by lifts.
4. The project system from SYP to MMR and beyond MMR is suitably modified to carry about 2 TMC/day and the storage capacity is also proposed to be increased from 11.43 TMC to 187.04 TMC involving 22 No's of Reservoir located in different segments of the command.

తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ ప్రాజెక్టులపై క్యాబినెట్ సబ్ కమిటీ

గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుండి మేడిగడ్డకు మార్చాలని సూచిస్తూ మంత్రులు హరీష్ రావు, ఈటెల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్ రావులతో కూడిన క్యాబినెట్ సబ్-కమిటీ రిపోర్ట్

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు	రీ ఇంజనీరింగ్ తరువాత కాళేశ్వరం ప్రాజెక్ట్
జలాశయాల సామర్థ్యం 16 టిఎంసీలు	జలాశయాల సామర్థ్యం 141 టిఎంసీలు
నీటి వినియోగం 160 టీఎంసీలు	నీటి వినియోగం 240 టీఎంసీలు
ఆయకట్టు 16.40 లక్షల ఎకరాలు	ఆయకట్టు 37 లక్షల ఎకరాలు (18.25 లక్షల ఎకరాల ఆయకట్టు + 18.80 లక్షల ఎకరాల స్థిరీకరణ)
పంపింగ్ సామర్థ్యం 1.80 టీఎంసీలు	పంపింగ్ సామర్థ్యం 3 టీఎంసీలు
భూసేకరణ, పునరావాసం కోసం చేసిన ఖర్చు ఎకరానికి 2 లక్షలు	భూసేకరణ, పునరావాసం కోసం చేసిన ఖర్చు ఎకరానికి 11 లక్షలు

కేంద్ర ప్రభుత్వం నుంచి కాళేశ్వరం ప్రాజెక్టుకు సాధించిన అనుమతులు

KALESHWARAM PROJECT
Status of Clearances

Sl. No.	NAME OF DIRECTORATE/ MINISTRY/ BOARD	STATUS / REMARKS
1	Hydrology (S)	**Clearance received** from CWC vide Lr.F.No.6/231/2017-PA (S)/1327-28, dt:30-10-2017.
2	Inter State Matters (ISM)	**Clearance received** from CWC vide Lr.No. U.No. 4/2/TEL./ISM-I/2017/927-928, Dt: 03-11-2017 & Lr.No. U.No. 4/2/TEL./ISM-I/2017/974, Dt: 30-11-2017
3	Construction Machinery Consultancy (CMC)	**Clearance received** from CWC vide U.O.No.21/Telangana/02/2017-CMC/432, dt:24-11-2017.
4	Irrigation Planning (S)	**Clearance received** CWC ID No.2/1481/IP (S)/2013/272 Dt: 13-04-2018 and B.C. Ratio finalized vide CWC ID No.2/1481/IP (S)/2013/320 Dt: 11-05-2018.
5	Ministry of Agriculture & Farmers Welfare (MoA &FW)	
6	Cost Appraisal (I)	**Finalized Cost received** from CWC vide ID No.10-A/27/2017/CA(I)-2/77, dt:01-05-2018.
7	Central Soil & Materials Research Station (CSMRS)	**Clearance received** from CSMRS vide U.O. No.29/36/Kaleshwaram/RM-I/CSMRS/2017/308, dt:21-05-2018.
8	Ministry of Environment, Forest and Climate Change **(MoEF & CC)**	1) Environmental Clearance: **Environmental clearance received** from MoEF vide Lr. No.J-12011/1/2017-IA-I(R) Dt: 22-12-2017 2) Forest Clearance: Stage-I clearance received from MoEF vide F.No 8-31/2017-FC Dt: 24-10-2017 **Stage-II clearance received** from MoEF vide F.No 8-31/2017-FC Dt: 24-11-2017
9	Central Ground Water Board **(CGWB)**	**Clearance received** vide Lr No: 4-1/CWC-PA/SML-CGWB/2017-1945 Dt: 21-11-2017
10	Ministry of Tribal Affairs **(MoTA)**	**Clearance received** vide Lr No: 21011/02/2022-FRA Computer No.24071 Dt: 30-01-2023.
11	Technical Advisory Committee **(TAC)**	**Acceptance of Kaleshwaram Project** in the 136th TAC Meeting held on 06-06-2018 communicated by CWC vide Minutes dt:14-06-2018.

- **కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా ఏడేండ్ల కాలంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు ఒక్క అనుమతి సాధించలేదు.**
- **కానీ కేసీఆర్ ప్రభుత్వం ఒకే ఏడాదిలో కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు సాధించింది.**

రీ-ఇంజనీరింగ్ తో గోదావరి నది సజీవం

క్ర.సం	జలాశయం	స్టేటస్	నీటి నిల్వ (టి ఎం సి)	బ్యాక్ వాటర్ (కి మీ)
1	శ్రీరాంసాగర్	పూర్తి అయింది	90	74
2	సదర్‌మాట్ బ్యారేజీ	పూర్తి అయింది	1.58	17
3	ఎల్లంపల్లి బ్యారేజీ	పూర్తి అయింది	20	36
4	అన్నారం బ్యారేజీ	పూర్తి అయింది	10.87	32
5	సుందిళ్ళ బ్యారేజీ	పూర్తి అయింది	8.83	31
6	మేడిగడ్డ బ్యారేజీ	పూర్తి అయింది	16.17	42
7	సమ్మక్కసాగర్ బ్యారేజీ	పూర్తి అయింది	6.94	30
8	సీతమ్మసాగర్ బ్యారేజి	నిర్మాణంలో ఉంది	36	50
	మొత్తం		**190.39**	**312**

ప్రాజెక్టులు - పెరిగిన అంచనాలు

క్ర.సం	ప్రాజెక్టు	తొలి అంచనా /సం	మొదటి సవరణ /సం	రెండవ సవరణ/సం	మూడవ సవరణ/సం	రెట్లు
1	నాగార్జునసాగర్	122/(1954)	163.54/(1968)	312.47/(1974)	1183.94/(2000)	9.7
2	శ్రీరాంసాగర్	40.13/(1964)	1519.15/(1992)	4300/(1997)	-	107.15
3	జూరాల	70/(1980)	204.75/(1985)	1240/(2008)	1815/(2016)	25.92
4	పులిచింతల	565.87/2003	681.604/2005	1281.00/2009	1816.17/2014	3.2
5	సింగూర్	29.25/(1975)	42.34/(1979)	104.36/(1989)	169.12/(1991)	5.7
6	ఎల్లంపల్లి	900/2004	1366.92/2013	2048.28/2016	-	5.7
7	దేవాదుల	6016/2005	9427.73/2009	13445.44/2017	17500/2024	2.91

దేశంలోనే అతి తక్కువ కాస్ట్ ఎస్కలేషన్ తో పూర్తి చేసిన ఏకైక ప్రాజెక్టు కాళేశ్వరం

సాగునీటి రంగంలో బీఆర్ఎస్ కృషి - ప్రయోజనాలు

ధాన్యం ఉత్పత్తి:

• 2014లో 68లక్షల టన్నులు
• 2023 నాటికి 2 కోట్ల 70 లక్షల టన్నులు

అన్ని రకాల పంటల దిగుబడి..

• 2013 –14లో ఒక కోటి 7 లక్షల 49 వేల టన్నులు
• 2022-23లో 4 కోట్ల 65 లక్షల 24 వేల 336 టన్నులు (నాలుగు రెట్లు పెరుగుదల)

సాగు విస్తీర్ణం:

• 2014లో కోటి 31లక్షల 34వేల ఎకరాలు
• 2023 నాటికి 2 కోట్ల 20 లక్షల ఎకరాలు

సాగునీటి రంగంలో బీఆర్ఎస్ కృషి - ప్రయోజనాలు

చేపల ఉత్పత్తి:

- మత్స్యశాఖ గణాంకాల ప్రకారం 2016-17 లో 1,93,732 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి, వాటి విలువ రూ. 1356.61 కోట్లు.
- 2020-21 నాటికి చేపల ఉత్పత్తి 3,49,000 మెట్రిక్ టన్నులకు పెరిగింది. వాటి విలువ రూ. 3141 కోట్లు.
- నాలుగేండ్ల లోనే చేపల ఉత్పత్తి 1,55,268 టన్నులు పెరిగింది. పెరిగిన ఉత్పత్తి విలువ రూ. 1784.39 కోట్లు.

కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద జలాశయాల నిర్మాణం జరిగినందున, చెరువులు, చెక్ డ్యాంలు సంవత్సరం పొడుగునా నీటితో నిండి ఉండటం వల్ల ఇది సాధ్యం అయ్యింది.

భూగర్భ జలాల పెరుగుదల

కాళేశ్వరంతో పాటు ఇతర ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం తర్వాత భూగర్భ జలాల మట్టం సగటున 5.36 మీటర్లు పైకి ఎగిసినట్లు వెల్లడించిన భూగర్భ జల శాఖ నివేదిక.

ment in the Ground Water Levels (Below Ground Level)

District	April meters	April meters	Improvement (From April 'to April'2023) meters
	2019	2023	Enhancement
Medak	25.72	14.40	11.32
Sangareddy	23.47	12.75	10.72
Mahaboobnagar	19.21	8.76	10.45
Sissipet	20.04	10.41	9.63
Rangareddy	18.73	10.20	8.53
Yadadri	15.39	7.62	7.77
rajanna Siricilla	17.78	10.44	7.34
Nalgonda	14.89	7.58	7.31
Jogulamba Gadwal	13.45	6.23	7.22
Jayashankar Bhupalapalli	16.3	9.66	6.64
Nagarkurnool	14.45	7.87	6.58
Janagaon	14.87	8.41	6.46
Medchal	16.65	10.27	6.38
Vikarabad	20.46	14.69	5.77
Natayanpet	15.24	9.58	5.66
karimnagar	13.12	7.64	5.48
warangal	10.75	5.40	5.35
kamareddy	18.79	13.59	5.20
Peddapalli	11.51	6.48	5.03
suryapet	10.28	5.43	4.85
Mahaboobabad	9.72	5.19	4.53
Nizamabad	17.05	12.58	4.47
Adilabad	13.73	9.93	3.80
Nirmal	13.04	9.58	3.46
Mulugu	11.61	8.30	3.31
Hanmakonda	10.16	6.97	3.19
Wanaparti	7.36	4.29	3.07
Jagitial	8.04	5.26	2.78
Khammam	7.15	5.68	1.47
Hyderabad	10.58	9.48	1.10
Bhadradri Kttagudem	10.63	9.74	0.89
Manchirial	7.60	6.96	0.64
Komuram Bheem Asifa	8.8	8.18	0.62
Telangana	**14.14**	**8.77**	**5.36**

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

"

హైదరాబాద్ తాగునీటి
సమస్యకు కాళేశ్వరం ప్రాజెక్టు
ద్వారా పరిష్కారం లభిస్తుంది.
ఇది ఎంతో సంతోషకరమైన
విషయం
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

" తెలంగాణ రాష్ట్ర సాగు, తాగు, పరిశ్రమల నీటి సమస్యలకు ముక్తిని ప్రసాదించే ప్రాజెక్టు ఇది.

- అప్పటి గవర్నర్ నరసింహన్

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

దేశంలో ఎక్కడా లేని విధంగా
పనులు అద్భుతంగా
జరుగుతున్నాయి. ప్రాజెక్టు డిజైన్,
పనుల ప్రణాళిక బాగుంది.

- కాళేశ్వరం ప్రాజెక్టు పనులను
పరిశీలించిన సందర్భంగా
సీడబ్ల్యూసీ చైర్మన్ మసూద్ హుస్సేన్

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

"

కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి మంచి పని చేశారు.

- ఏపీ సీఎం చంద్రబాబు

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

"

దేశ చరిత్రలోనే కాళేశ్వరం
లాంటి గొప్ప ప్రాజెక్ట్
లాంటిది ఎక్కడా లేదు.

- కాంగ్రెస్ నాయకుడు
కోమటిరెడ్డి వెంకటరెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

"కాళేశ్వరం ప్రాజెక్టులో వరుస బ్యారేజీల నిర్మాణం వలన గోదావరి నది సజీవ నదిగా మారిందని మెగసెసే అవార్డు గ్రహీత, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్ర సింగ్ ప్రశంస.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

"తాము సమకూర్చిన నిధులను ప్రాజెక్టు పనుల కోసం సమర్ధవంతంగా ఖర్చు చేసినందుకు కాళేశ్వరం కార్పొరేషన్ కు ఏ గ్రేడ్ సర్టిఫికేట్ అందజేసిన రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (REC).

आरईसी REC
Endless energy. Infinite possibilities.

REC LIMITED आर ई सी लिमिटेड
(Formerly Rural Electrification Corporation Limited)
A Government of India Enterprise
A 'NAVARATNA' Company under Ministry of Power

Regional Office : Hyderabad
NPA Post, Shivarampally, Hyderabad – 500052
Phone : 040-29805034, 29804520/ Fax : 040-29804235
e-mail : reclpohyd@yahoo.com Web : www.recindia.nic.in
Corporate Identity Number : L40101DL1969GOI005095

GM
21/01/22

Lr.No.REC/RO/HYD/KIPCL/2021-22/ 151

Date: 19.01.2022

Managing Director,
Kaleshwaram Irrigation Project Corporation Ltd.,
1st Floor, West Block, Jalasoudha Bld.,
Errummanzil, Hyderabad – 500082

Sub: Grading in respect of State Power Utilities(SPU)/State Govt/Joint ventures-Reg.

Sir,

The Competent Authority has approved the grading of Kaleshwaram Irrigation Project Corporation Ltd as **A Category** based on its financial/other information as per existing guidelines. This will be effective w.e.f 13th Jan'2022.

Thanking You,

Yours faithfully,

(Ch.V.Lakshmanacharyulu)
General Manager(F&A)

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

ఈనాడు
epaper.eenadu.net

గజ్వేల్ పురపాలికలో మిషన్ కాకతీయలో బాగు చేసిన పాండవుల చెరువు గురించి పంజాబ్ సీఎం భగవంత్‌సింగ్ మాన్‌కు వివరిస్తున్న రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్

తెలంగాణ జలవిధానం దేశానికే ఆదర్శం

- పంజాబ్‌లోనూ ఇక్కడి పద్ధతులు అమలు చేస్తాం
- గజ్వేల్ పర్యటనలో ఆ రాష్ట్ర సీఎం భగవంత్‌సింగ్ మాన్

ఈనాడు, సిద్దిపేట: తెలంగాణలో భారీ జలాశయాలతోపాటు గ్రామాల్లో చెక్‌డ్యాంలు నిర్మించి నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటున్న తీరు బాగుందని పంజాబ్ సీఎం భగవంత్‌సింగ్ మాన్ ప్రశంసించారు. ఇక్కడి నీటిపారుదల విధానం దేశానికే ఆదర్శమన్నారు. ఈ పద్ధతులను తమ రాష్ట్రంలోనూ అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మార్చిలో తాము ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఈ అంశానికి ప్రాధాన్యమిస్తామని తెలిపారు. నీటిపారుదల రంగంలో తెలంగాణ సర్కారు చేపట్టిన కార్యక్రమాల అధ్యయనానికి తమ రాష్ట్రానికి చెందిన అధికారుల బృందంతో కలిసి ఆయన గురువారం గజ్వేల్ నియోజకవర్గానికి వచ్చారు. ...మిగతా 2లో

"తెలంగాణ జల విధానం దేశానికే ఆదర్శం
- పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్

Apr 22, 2024

THE NEW INDIAN EXPRESS

Telangana

Telangana: Central Water Commission calls Kaleshwaram an 'engineering marvel'

A Central Water Commission team, upon the invitation ofthe State govt, tours KLIS sites for two days, heaps praises

Members of the CWC team interacting with officials at the Kaleshwaram Project site | Express photo

HYDERABAD: "Kaleshwaram Lift Irrigation Scheme (KLIS) is an engineering marvel and a unique one. We have never come across such a project in the country or outside of it." This is not something that we are saying, this is the collective view of a team from Central Water Commission (CWC), which visited the KLIS site for two days.

The scheme, which required CWC clearance, involving several directorates, now stands high chances of getting the required clearances in the next CWC meeting. As of now, the CWC team had visited the project site on the request of the State government.

"కాళేశ్వరం ప్రాజెక్టు ఒక 'ఇంజనీరింగ్ మార్వెల్'.
అనుమతులు ఇచ్చిన ప్రాజెక్టు తమ పదవీ కాలంలోనే పూర్తి కావడం మొదటిసారి చూస్తున్నా..
- కేంద్ర జల సంఘం చీఫ్ ఇంజనీర్ సి కె ఎల్ దాస్

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

"

2023 లో "Enduring Symbol of Engineering Progress and Partnership" అవార్డును ప్రదానం చేసిన అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్.

Telangana Today

Monday, May 26, 2025

Hyderabad Telangana AP News India World Entertainment Sport Science and Tech Busine

Home | Telangana | Kaleshwaram Recognised As An Enduring Symbol Of Engineering Progress Asce

Telangana's Kaleshwaram recognised as an enduring symbol of engineering progress by ASCE

ASCE President Maria Lehman bestowed the distinguished recognition on the Kaleshwaram Lift Irrigation Project as an enduring symbol of engineering progress and partnership

BY TELANGANA TODAY UPDATED ON - 23 MAY 2023, 12:48 AM

Hyderabad: Telangana's Kaleshwaram Lift Irrigation Project has been recognised as an enduring symbol of engineering progress and partnership by the American Society of Civil Engineers (ASCE), the United States of America's oldest engineering society founded in 1852.

The ASCE's plaque bestowing this prestigious recognition to the project, was handed over to IT and Industries Minister KT Rama Rao at the World Environmental and Water Resources Congress at Nevada, US on Monday.

LATEST NE

- Hyderaba suicide i
- Dallas Ra extends s celebrati
- Man stab in Hydera
- Hyderaba property
- Kothagud official ex Tekulapa
- Telangan Technolo firemen c
- Covid-19 Telangan
- New arch in Siddip

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రశంసలు

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం 'కాళేశ్వరం'

- జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ కితాబు
- భారీ అవినీతి జరిగినట్లు కాగ్ నివేదిక ఇచ్చిందన్న ప్రశాంత్‌భూషణ్

ఈనాడు, దిల్లీ: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై నాగం జనార్దన్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ ముగిసిన అనంతరం సీనియర్ న్యాయవాదులను ఉద్దేశించి జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో దీర్ఘకాలం ఉన్నానని, ఆ ప్రాజెక్టు ప్రపంచంలో అతిపెద్ద ఎత్తిపోతల పథకమని పేర్కొన్నారు. దాని కింద 18 లక్షల ఎకరాలు సాగవుతోందని చెప్పారు. వరి సాగు పెరిగిపోవడంతో ఆ పంటసాగును ఆపేయాలని రాష్ట్ర ప్రభుత్వం రైతులపై ఒత్తిడి తీసుకురావాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణలో వరి విస్తృతస్థాయిలో పండుతోందన్నారు. అంతిమంగా ప్రాజెక్టు వల్ల రైతులకు ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. నాగం తరఫు న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ స్పందిస్తూ కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినట్లు కాగ్ స్పష్టమైన నివేదిక ఇచ్చిందన్నారు. ఈ ప్రాజెక్టులో విస్తృతస్థాయి ప్రజాప్రయోజనాలు ఇమిడి ఉన్నాయన్నదే తన ఉద్దేశమని జస్టిస్ సతీశ్‌చంద్ర శర్మ వ్యాఖ్యానించారు. ప్రశాంత్‌భూషణ్ బదులిస్తూ భారీ మోసాలు చేసి ప్రయోజనాలు కల్పించకూడదన్నారు. ముకుల్ రోహత్గీ స్పందిస్తూ... మోసం జరిగి ఉంటే ఇతరులెవరైనా చెప్పి ఉండొచ్చని, ఒకే వ్యక్తి ఒకదాని తర్వాత ఒకటిగా పిటిషన్లు దాఖలు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.

ప్రపంచంలోనే కాళేశ్వరం అతిపెద్ద ఎత్తిపోతల పథకం. దీని వల్ల సాగు పెరిగింది.
- సుప్రీంకోర్టు న్యాయమూర్తి.

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం లక్ష్మీపూర్‌లో కాళేశ్వరం ప్రాజెక్టును పరిశీలిస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు

కాళేశ్వరం అద్భుతం

- కొనియాడిన హైకోర్టు న్యాయమూర్తులు

రామడుగు/ధర్మారం: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టు ఓ అద్భుత నిర్మాణమని ఉమ్మడిహైకోర్టు న్యాయమూర్తుల బృందం కొనియాడింది. మంగళవారం పెద్దపల్లిజిల్లా నందిమేడారం శివారులో 6వ ప్యాకేజీ, కరీంనగర్‌జిల్లా లక్ష్మీపూర్ శివారులో ఎనిమిదో ప్యాకేజీ పనులను ఈ బృందం సందర్శించింది. ప్రత్యేక వాహనాల్లో సొరంగమార్గం ద్వారా 450 అడుగుల లోతులోకి వెళ్లిన న్యాయమూర్తులకు, ప్రాజెక్టు అధికారులు ప్రధాన టన్నెల్స్‌తోపాటు పంపుహౌస్, తదితర నిర్మాణాల గురించి వివరించారు. ఆతర్వాత కంట్రోల్‌సిస్టమ్, సర్జ్‌పూల్స్‌ను సందర్శించారు. గ్రావిటీ కెనాల్‌తోపాటు ఇక్కడ ఏర్పాటుచేసిన 400కేవీ సబ్‌స్టేషన్ గురించి తెలుసుకున్నారు. అనంతరం న్యాయమూర్తులు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు దేశచరిత్రలో ఓ కలికితురాయిలా మారుతుందని చెప్పారు. ఇంజినీర్ల పనితనం అభినందనీయమని కొనియాడారు. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తులు పొనుగోటి నవీన్‌రావు, చల్లా కొదండరామ్, ఏ రాజశేఖర్‌రెడ్డి, ప్రాజెక్టు సీఈ ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్ఈ వెంకటరాములు, ఈఈ నూనె శ్రీధర్, డీఈఈ గోపాలకృష్ణ, ఏఈఈలు ... వాస్, సురేశ్‌కుమార్, రమేశ్‌నాయక్ ఉన్నారు.

కాళేశ్వరం అద్భుతం, ఇంజనీర్ల పనితనం అభినందనీయం.
- రాష్ట్ర హై కోర్టు చీఫ్ జస్టిస్ నాయకత్వంలో హైకోర్టు జడ్జీల బృందం

కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు

#1 కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరాకు నీళ్ళు రాలేదా ?

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఇచ్చిన రిపోర్టు ప్రకారం 20 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ద్వారా నీళ్లు అందించినట్లు వెల్లడి.

- కాళేశ్వరం లక్ష్యం.. 37 లక్షల ఎకరాలు (18.25 లక్షల ఎకరాల ఆయకట్టు + 18.80 లక్షల ఎకరాల స్థిరీకరణ)

Ayacut Created Details

- **Total ayacut of 98,570 acres** irrigated through Kaleshwaram project
- **456 MI tanks filled through Kaleshwaram project Canals**
- **Ayacut covered about 39,146 Acres**
- **2,143 Nos. of MI tanks** were filled with Kaleshwaram project through other projects canals of SRSP – I&II, Nizam Sagar and **ayacut covered about 1,67,050 acres**
- Existing ayacut was stabilized under SRSP stage-I below LMD, SRSP Stage-II and Nizamsagar projects in form of crucial wettings at crucial period in the crop cycle, thereby stabilizing the ayacut of **17,08,230 Acres (Khariff & Rabi – Proposed) in 2023-24**
- From 2020-21 Rabi to 2023-24 Kharif, water was released to **Kudelli Vagu and Haldi Vagu to 66 check dams for an ayacut of 20,576 acres**

Source: Submission of Irrigation Engineers Report to the Newly Formed Congress Government

కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు

#2 కాళేశ్వరం ప్రాజెక్టు కుప్పకూలిందని NDSA చెప్పిందా ?


NDSA Way Forward

- Before the remedial measures can be formulated, the extent of settlement and damage to the raft needs to be ascertained by project authorities and balance input/data provided to the committee.
- The distress condition developed in one block of the Medigadda barrage is adversely affecting the functionality of the barrage. To avoid further aggravation of the situation until it is fully rehabilitated, the following measures should be taken:
  - a. Hydraulic head should not be created by ponding as it may worsen piping.
  - b. Gantry crane should not be operated.
  - c. Gates in block number 7 should not be operated.
- After obtaining the results from the various investigations and on opinion of the Expert Committee, the restoration of the Block 7 of Medigadda Barrage will be taken up and the Barrage will be under operation.

లక్ష కోట్లు కొట్టుకుపోయాయి, ప్రాజెక్టు కుప్ప కూలిందనే దుష్ప్రచారం పూర్తి అవాస్తవమని స్వయంగా NDSA నే తన రిపోర్టులో తేటతెల్లం చేసింది.

మేడిగడ్డ బ్యారేజీకి మరమ్మతులు చేయవచ్చని రిపోర్టులో స్పష్టంగా పేర్కొంది.

కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు

#3 ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత, డిజైన్ల లోపం ఉందా ?

నాలుగు దశాబ్దాలలో ఎన్నడూ రానటువంటి వరద 2022 లో (29 లక్షల క్యూసెక్కులు) వచ్చినా, 2023 లో 15 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా.. ప్రాజెక్టు చెక్కు చెదరలేదు. మేడిగడ్డ మేటిగడ్డలా నిలబడింది.

నెమ్మదించిన గోదావరి.. ఎస్సారెస్పీ గేట్లు క్లోజ్

July 17, 2022

- నెమ్మదించిన గోదావరి.. ఎస్సారెస్పీ గేట్లు క్లోజ్
- వరద కాలువ నుంచి మిడ్ మానేరుకు నీళ్లు
- కాళేశ్వరం నుంచి భద్రాచలం దాకా ప్రమాదకరంగానే ప్రవాహం
- కృష్ణా బేసిన్‌లో నారాయణపూర్ నుంచి జూరాలకు లక్షన్నర క్యూసెక్కులు
- శ్రీశైలం ప్రాజెక్టుకు పెరిగిన వరద

హైదరాబాద్, వెలుగు: వారం రోజుల పాటు తీర ప్రాంత జనజీవనాన్ని అతలాకుతలం చేసిన గోదావరి కాస్త శాంతించింది. ఎగువన రెండు రోజులుగా వర్షాలు లేకపోవడంతో వరద తగ్గిపోయింది. కానీ కాళేశ్వరం నుంచి భద్రాచలం వరకు ఇంకా ప్రమాదకర స్థాయిలో ఉరకలెత్తుతున్నది. ఒకానొక దశలో మేడిగడ్డ వద్ద 29 లక్షల క్యూసెక్కులకు చేరువైన ప్రవాహం శనివారం రాత్రికి 10 లక్షల క్యూసెక్కులకు తగ్గిపోయింది. ఇక్కడ ప్రవాహం కొంత తగ్గినా ఏటూరునాగారం నుంచి భద్రాచలం దాకా ఇంకా ప్రమాదం పొంచి ఉంది. ఇక మహారాష్ట్రతోపాటు లోకల్ క్యాచ్‌మెంట్‌లోనూ వర్షాలు లేకపోవడంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు క్లోజ్ చేశారు.

కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు

#4 ప్రాజెక్టు నిర్మాణంలో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందా ?

- కాళేశ్వరం ప్రాజెక్టు DPR రూ. 80,190 కోట్లు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఖర్చు రూ. 94,000 కోట్లు.
- వాస్తవం ఇదయితే.. లక్ష కోట్లు కూడా ఖర్చు కానీ ప్రాజెక్టులో రూ. లక్ష కోట్లు అవినీతి జరిగిందనేది కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారమే..



6th Floor(S), Sewa Bhawan,
R.K.Puram, New Delhi-66
Tel.Ph.011-29583427

Sub: Kaleshwaram Project,Telangana (New CCA 738851 ha & stabilization of existing CCA 762028 ha) - Examination of Cost Estimates-reg.

Ref: (i) CWC No. 6/231/2017/PA(S)/180-92 dated 28.02.2017
(ii) CE/KPH/DCE/DEE-3/AEE-9/CWC/camp/2017 dated 27.11.2017

The cost estimate of the project cited above for Rs. 80704.84 Cr. at SOR 2015-16 was received from Project Authorities vide letter under reference no. (ii) above for examination of cost aspects. After examination of estimates and compliances submitted by the State Govt. on various observations/ clarifications sought by this directorate and also detailed discussion/ consultation with the project authorities, cost of the project has been finalised for **Rs. 80190.46 Cr** (at SOR 2015-16), out of which an expenditure of Rs. 23,022.74 Cr has been incurred up to December-2017 according to details submitted by the competent authority of the project. It was further informed by the State Govt. that during the period of Jan.'18 to March'18 an expenditure of Rs.7630.98 cr was incurred and total expenditure on the project is Rs. 30653.72 Cr. up to March, 2018 vide their letter dated 25.04.2018.

The finalized cost is subject to correctness of detailed surveys and investigations, approved final alignments of distribution system and final drawings and designs submitted by the project authorities, quantities considered in the estimate with supporting documents provided and duly certified by the project authorities as also the acceptance of the project by the other concerned directorates of CWC and other associated central agencies.

Further, it is important to note that it was intimated vide the D.O. letter no.6/231/2017-PA(S)/1602-1605 dated 22.12.2017 addressed to the Principal Secretary (Irrigation & CAD), Govt. of Telengana from the Chief Engineer (PAO), CWC that estimate should be realistic and need not to be revised in next three years at least. In response to this, Principal Secretary (Irrigation & CAD), Govt. of Telengana vide his D.O. letter no. 1/Spl.CS(Irr)/2018 dated 6.01.2018 has given the targeted dates of completion for the project components through its packages as December, 2018 as the latest. The abstract of cost of the proposal is enclosed herewith for necessary action.

This issues with the approval of Chief Engineer (PAO), CWC.

Encl: As Above

01.05.18

(Rajiv Kumar)
Director

కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు

ప్రాజెక్టు నిర్మాణంలో రూ. లక్ష కోట్ల అవినీతి జరిగిందా ?

- 94,000 కోట్లు ఖర్చు అయిన ప్రాజెక్టుకు లక్ష కోట్ల అవినీతి ఎలా అవుతుంది.

\- రేవంత్ రెడ్డికి పిల్లని ఇచ్చిన మామ సూదిని పద్మా రెడ్డి సమాధానం

కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు

#5 కాళేశ్వరం ప్రాజెక్టు సర్వే, డీపీఆర్ కోసం రూ. 677 కోట్లా ?

- కాళేశ్వరం ప్రాజెక్టు సర్వే, డీపీఆర్ తయారు చేసే పనిని కేంద్ర ప్రభుత్వ సంస్థ WAPCOS కి రాష్ట్ర ప్రభుత్వం అప్పగిస్తూ రెండు జీవోలు జారీ చేసింది.

- WAPCOS కి ఇచ్చిన మొదటి జీవోలో రూ. 677.67 లక్షలు అని ఉంటే దాన్ని రూ. 677 కోట్లు అని దుష్ప్రచారం.

ABN ఆంధ్రజ్యోతి

డీపీఆర్‌కు రూ.677 కోట్లా?

లెక్కలన్నీ ఉన్నాయి.. అబద్ధాలు చెప్పొద్దు

జలసంఘం లేఖలను దాచిపెట్టారా? లేదా?

మాజీ అధికార్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఫైర్

జ్ఞాపకశక్తి తగ్గిందన్న మాజీ ఈఎన్సీ మురళీధర్

హైదరాబాద్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): బ్యారేజీ డీపీఆర్‌ల తయారీకే వ్యాప్కోస్‌కి రూ.677 కోట్లు ఏ విధంగా చెల్లించారని కాళేశ్వరంపై వి చారణకు వేసిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో పని చేసిన ఉన్నతాధికారుల్ని ప్రశ్నించింది. కేవలం రూ.18 కోట్లు మాత్రమే ఇచ్చామని రామగుండం మాజీ ఈఎన్‌సీ నల్లా వెంకటే శ్వర్లు బుకాయించబోగా బిల్లుల చెల్లింపుల లెక్కలన్నీ తమ దగ్గరున్నా యని, అబద్ధాలు చెప్పి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయొద్దని

GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Irrigation & CAD Department - Dr. BRAPCSS – Preparation of Detailed Project report for construction of Barrage at Medigadda (Kaleshwaram) & Lift Irrigation Scheme, Mahadevpur (M), Karimnagar District to Mid Manair Reservoir – Revised Estimate Submitted for approval – Permission Accorded – Orders issued.

==

IRRIGATION & CAD (Projects-II) DEPARTMENT

G.O.RT.No. 40 **Dated: 18-01-2016**
Read:-

From the Chief Engineer, Dr. B.R. Ambekar Pranahita Chevella Sujala Sravanthi Project, Hyderabad,Lr.No.CE/Dr.B.R.A PCSS/DCE/DEE-3/AEE-9/ WAPCOS/2015/918, Dt.15-10-2015.

@@@

ORDER:

In the circumstances reported by the Chief Engineer, Dr. B.R. Ambedkar Pranahita Chevella Sujala Sravanthi, Hyderabad in the reference read above, Government after careful examination of the proposal hereby accord Revised administrative approval for Preparation of DPR for construction of Barrage at Medigadda (Kaleshwaram) & Lift Irrigation scheme, Mahadevpur (M) Karimnagar District Mid Manair Reservoir" with an amount of Rs.677.67 Lakhs.

కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు

#6 NDSA ద్వంద్వ నీతి ?

- మేడిగడ్డలో ఒక్క పిల్లర్ అక్టోబర్ 21, 2023 నాడు కుంగితే రెండు రోజుల్లో NDSA బృందం వచ్చి హడావుడి చేసింది.

- అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రాథమిక నివేదిక, పార్లమెంటు ఎన్నికల ముందు మధ్యంతర నివేదిక, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు తుది నివేదిక ఇచ్చి పొలిటికల్ డైవర్షన్ కు తెర తీసింది.

- కానీ అదే గోదావరి నది మీద నిర్మిస్తున్న పోలవరం విషయంలో మాత్రం అందుకు భిన్నంగా NDSA వ్యవహరించింది. డయా ఫ్రమ్ వాల్ కొట్టుకపోయినా, గైడ్ బండ్ కూలినా, కాఫర్ డ్యామ్ లీకేజి అయినా NDSA కు కనిపించలేదు. ఏండ్లు గడిచినా కన్నెత్తి చూడలేదు.

- నాడు పోలవరం చీఫ్ ఇంజనీర్ గా ఉన్న వ్యక్తే నేడు NDSA ఛైర్మన్ గా ఉన్నాడు. అందుకేనేమో ఈ ద్వంద్వ నీతి.

కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు

#7 నది లేని చోట జలాశయాలు ఎక్కడా లేవా ?

- ఎక్కడో ఎందుకు.. నాటి సీమాంధ్ర పాలకులు ఉమ్మడి ఏపీలో నదిలేని చోట నిర్మించిన జలాశయాల వివరాలు ;

కండలేరు - 68 టీఎంసీలు
గోరకల్లు - 10 టీఎంసీలు
వెలిగొండ - 41 టీఎంసీలు
వెలుగోడు - 17 టీఎంసీలు
బ్రాహ్మంగారి మఠం - 17 టీఎంసీలు
అవుకు - 7 టీఎంసీలు
అలుగునూరు - 3 టీఎంసీలు
బొల్లంపల్లి రిజర్వాయర్ - 150 టీఎంసీలు (ఏపీ అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టులో భాగంగా ప్రతిపాదించిన రిజర్వాయర్)

మల్లన్న సాగర్ రిజర్వాయర్

కాళేశ్వరంలో నదిలేని చోట జలాశయాలు నిర్మించారంటూ గగ్గోలు పెట్టే సోకాల్డ్ మేధావులకు, బిజెపి కాంగ్రెస్ నాయకులకు ఇవి కనిపించడం లేదా ?

కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాలు

#8 మేడిగడ్డ బ్యారేజీని రిటైర్డ్ ఇంజనీర్లు వ్యతిరేకించారా ?

మేడిగడ్డ బ్యారేజి నిర్మాణాన్ని రిటైర్డ్ ఇంజనీర్లు వ్యతిరేకించలేదు. రిటైర్డ్ ఇంజనీర్ల ఏరియల్ సర్వే అధ్యయనం అనంతరం బ్యారేజి నిర్మాణానికి మేడిగడ్డ అనువైన ప్రదేశమని నివేదికలో స్పష్టం చేశారు.

Retired Engineers Report Page No. 7

> The Site of barrage was examined during the aerial survey and proposed site for construction of barrage is feasible in view of less width of Godavari River. As per Topo study the FRL of the Barrage can be fixed at about +105.000 M without submerging Patta Lands in Maharastra State.

Retired Engineers Report Page No. 8

> The Proposed Alignments of Tunnels and Gravity canal are passing through coal belt area i.e., Tadcherla coal block and Singareni open cast mines. Due to the presence of coal belt area in the alignment, execution of either Tunnels or Gravity canals may not be possible.

కానీ తాడిచర్ల బొగ్గు గనులు, సింగరేణి ఓపెన్ కాస్ట్ గనులు ఉన్న కారణంగా మేడిగడ్డ నుండి మిడ్ మానేరుకు నీటి తరలింపునకు అవి అవరోధంగా మారుతున్నాయని సూచించారు.

- ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ - మిడ్ మానేరు మార్గాన్ని మార్చి మేడిగడ్డ నుండి ఎల్లంపల్లి బ్యారేజీకి నీటిని గోదావరి మార్గంలో తరలించాలని, ఈ క్రమంలోనే అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు ఏర్పాటు చేసి ఎల్లంపల్లికి, అక్కడి నుండి మిడ్ మానేరుకు నీటిని తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో కుప్పకూలిన ప్రాజెక్టులు



జై తెలంగాణ